

రామడుగులో ప్రచార ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె, నాయకులు, కార్యకర్తలు

# మోసపోతే గోసపడుతం

- బీఆర్ఎస్ అంటే వెలుతురు.. కాంగ్రెస్ అంటే చీకటి
- ఏది కావాలో ఆలోచించండి
- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 14 : ''కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, మోసపోతే గోసపడుతం.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే అంటే వెలుగులు ఉంటాయి.. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటిమయం అవుతుంది.. ఏది కావాలో మీరే ఆలోచించి ఓటేయండి'' అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రామడుగు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బిడ్డనైన తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు. గతంలో స్థానికేతరులు గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని, తాను పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటున్నానని, ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను విరించారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మరళీకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కృష్ణారెడ్డి, వివేకానంద, నాయకులు పుడూరు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- ఆశతో రాలేదు.. ఆశయంతో వచ్చాను
- సమస్యల పరిష్కారంలో ముందుంటా
- 3 గంటల కరెంట్ కావాలా? 24గంటలు కావాలా?
- ప్రజలారా ఆలోచించుకోవాలి
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- వట్టెంల, ఫాజుల్‌నగర్, తుర్కాషీనగర్, నమిలిగుండుపల్లి ఎన్నికల ప్రచారం



వట్టెంలలో మాట్లాడుతున్న వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడ రూరల్, నవంబర్ 14: 'అరవై ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదు.. మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాల్నా.. 24గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ సర్కారు కావాల్నా.. ప్రజలారా మీరే ఆలోచించండి.. తాను ఆశతో రాలేదు.. ఆశయంతో మీ ముందుకు వచ్చిన.. ఒక్కసారి అవకాశం ఇస్తే మీ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా.. అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్‌నగర్, తుర్కాషినగర్, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, 60ఏండ్లు అధికారంలో ఉండి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ చేసిందేమిలేదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లల్లోనే సీఎం కేసీఆర్ సాగునీరు, తాగునీరు అందించారని గుర్తుచేశారు. ఎప్పుడు వచ్చామన్నది ముఖ్యం కాదని.. ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో తాగునీటి, కరెంట్ కటకటతోపాటు సాగునీరు లేక పంటలు పండక రైతులు గల్ఫ్ వెళ్లారని గుర్తుచేశారు. ఇప్పుడు 24గంటల కరెంట్, సాగు, తాగునీరు ఉండడంతో స్వగ్రామాలకు వచ్చి సంబురంగా పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఇన్నేండ్లు పట్టించుకొని కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ఓట్ల కోసం గ్రామా ల్లో తిరుగుతూ సానుభూతి కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. కాగా, పలు గ్రామాల్లో చల్మెడకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, గడ్డం హన్మాండ్లు, ఎంపీపీ బండ మల్లేశం, మండలాధ్యక్షుడు గోస్కుల రవి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, సర్పంచులఫోరం మండలాధ్యక్షుడు ఏశ తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్మ బాల్‌రెడ్డి, సర్పంచులు యామ సుమతి, నాగుల వేణుగోపాల్, షేక్‌రిజ్వానా, చంద్రగిరి లక్ష్మి, ఉపసర్పంచ్ అంజయ్య, నాయకులు యామ తిరుపతి, షేక్‌పాషా, శ్రీనివాస్, వంశీ, రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



ఫాజుల్‌నగర్‌లో వృద్ధుడిని ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# ప్రచారానికి కేటీఆర్

- నేడు వేములవాడ నియోజకవర్గంలో పర్యటన
- వేములవాడ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా రాక
- కథలాపూర్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభకు హాజరు
- చందుర్తి, రుద్రంగి, వేములవాడ, తంగళ్లపల్లిలో రోడ్‌షోలు
- ఏర్పాట్లను పరిశీలించిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి



కథలాపూర్ శివారులో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, నాయకులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14(నమస్తే తెలంగాణ)/కథలాపూర్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ నేడు వేములవాడ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్‌తో కలిసి బహిరంగసభతోపాటు రోడ్‌షోల్లో పాల్గొననున్నారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డి, కోరుట్ల మీదుగా బుధవారం కథలాపూర్ మండలానికి చేరుకుంటారు. ఉదయం 11గంటలకు వరద కాలువ పక్కన మైదానంలో జరిగే కథలాపూర్, మేడిపల్లి మండలాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరై ప్రసంగిస్తారు. కథలాపూర్, మేడిపల్లి, బీమారం మండలాల పెద్ద సంఖ్యలో 12వేల మందికిపైగా సభలో పాల్గొననుండగా , ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు రుద్రంగి, 01.30 గంటలకు చందుర్తి, 2గంటలకు కోనరావుపేట, 3.30గంటలకు వేములవాడ, 6గంటలకు తంగళ్లపల్లి మండలాల్లో రోడ్‌షో మండలాల్లో రోడ్‌షోలో పాల్గొంటారు. కాగా, ప్రచారంలో భాగంగా తమ మండలానికి మొదటి సారి వస్తున్న రామన్నను చూసేందుకు మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### కేటీఆర్ సభకు శరవేగంగా ఏర్పాట్లు

చందుర్తి, నవంబర్ 14: ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామ ప్రవేశ మార్గంలో గల మైదానంలో భారీ వేదికను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి శ్రీధర్ దగ్గరుండి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానే. సుమారు పది వేల మందితో సభ జరగనుండగా, అసౌకర్యం కలుగకుండా తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వైస్ఎంపీపీ అబ్రహం, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ పెగ్గర్ల రమేశ్‌రావు, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ అశోక్, కేటీసీబీ డైరెక్టర్ కిషన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షుడు కమలాకర్‌రావు ఉన్నారు.



# కాంగ్రెస్ మాయలో పడి ఆగం కావద్దు

గన్నేరువరం: చొక్కారావుపల్లిలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు బొట్టు పెడుతూ, మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు తెచ్చుకోవడమే
- 24 కరెంట్ కావాలా? మూడు గంటలు కావాలా?
- ఎన్నికలు రాగానే కవ్వంపల్లి వస్తున్నడు
- కరోనా సమయంలో ఎక్కడున్నడు
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం, నవంబర్14: 'కాంగ్రెస్ మాయలో పడి ప్రజలు ఆగం కావద్దు.. ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే.. 24 గంటలు కరెంటిచ్చే బీఆర్ఎస్ కావాలా? 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా? రైతులే తేల్చుకోవాలి' అని మానకొండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచించారు. మంగళవారం ఆయన గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, చొక్కరావుపల్లి, చాకలివానిపల్లి, మైలారం, హన్మాజిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కరెంటు, సాగునీరు, తాగునీటి కోసం అరిగోస పడ్డామని గుర్తు చేశారు. రైతులపై కాంగ్రెస్ విషం కక్కుతుందని, రైతుబంధు, రుణమాఫీ ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని మండిపడ్డారు. 60ఏండ్ల పాలనలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే కవ్వంపల్లి వస్తున్నాడని, కరోనా సమయంలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, మతానికి చెందిన 200 మంది బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.